క్లుప్తంగా

డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాజిపేట: తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ రామకృష్ణయ్య తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కళాశాల సిబ్బందితో కలిసి ఆయన మంగళవారం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. జడ్చర్ల సమీపంలోని మాచారంలో నూతనంగా నిర్మించిన తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో విద్యతో పాటు ఉచిత వసతి కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీలో చేరాలని కోరారు.

విద్యార్థికి ఆర్థికసాయం

వెల్దండ: మండలంలోని రాచూర్ గ్రామానికి చెందిన కొమ్ము సింధూర ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతోంది. వైద్య విద్యార్థి చదువుకోసం మంగళవారం కాంగ్రెస్ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్ వ్యక్తిగతంగా ఆమె తండ్రి కొమ్ము వెంకటయ్యకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. విద్యార్థిని కుటుంబం ఆర్థికసమస్యలతో ఇబ్బందులు పడుతుండటంతో ప్రతి ఏడాది రూ.10వేలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గున్నేల శ్రీనివాసులు, అలీ, శంకర్‌నాయక్, తదితరులు ఉన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



వెల్దండ: మండలంలోని కుప్పగండ్ల, చౌదర్‌పల్లి, రాఘయపల్లి గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాపాడుకుందామన్నారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కిసాన్‌సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రమేష్‌ముదిరాజ్, శేఖర్, పుల్లయ్య, శ్రీనివాస్ యాదవ్, రమేష్‌గౌడు, శివరాజ్‌గౌడు, మాజీ సర్పంచులు రామచంద్రయ్య, రాములు, చంద్రశేఖర్, శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

వెల్దండ: పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని పశువైద్య అధికారి శ్యామ్‌సుందర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అజిలాపూర్, కుప్పగండ్ల, సిలోనిబావితండా తదితర గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నరేష్‌రెడ్డి, నరసింహ, ఫణిందర్‌రెడ్డి, శ్రీను, తిరుపతయ్య, బాలు, మొగులయ్య, సాయిబాబా, విజేందర్, తదితరులు ఉన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చర్యలు


పెంట్లవెల్లి: తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీఓ దేవేందర్, తహసీల్దార్ జయసింహలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్యేక అధికారి శ్రావణ్‌కుమార్ మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వివరాలను వెంటనే సేకరించి పేదలకు ఇళ్లు అందేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, తహసీల్దార్ విజయసింహ, ఎంపీడీఓ దేవేందర్, గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

వంగూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ సమస్య తీవ్రంగా ఉందని వివరించారు. అదేవిధంగా ఉపాధిహామీ కూలీలకు త్వరితగతిన బిల్లులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, శివరాములు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

కల్వకుర్తి రూరల్: విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు డాక్టర్ చారకొండ వెంకటేష్, టీశాట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ కార్యాలయాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో రామస్వామి, అలీ తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ



జశ్వంతి బైపీసీ (979/1000)



గీత సీఈసీ (958/1000)



అక్షిత ఎంపీసీ (956/1000)



శ్రావణి (975/1000)

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.

■ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో కె. నాగాక్షిత 945 /1000, బైపీసీ విభాగంలో కె. దీపిక 931/1000, హెచ్‌ఈసీ విభాగంలో కె. నందిని 919, ఎంపీసీ విభాగంలో ఎస్. వైష్ణవి 900 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రాణి, అధ్యాపక బృందం అభినందించారు.

■ కొల్లాపూర్ పట్టణంలోని ఆర్‌ఐడీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన సీఈసీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని గుడమోని మౌనిక 477 మార్కులు సాధించి నియోజకవర్గ టాపర్‌గా నిలిచింది. బీపీసీ విభాగంలో సెకండ్ ఇయర్ విద్యార్థిని కుసుమకుమారి 905 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. ఆర్‌ఐడీ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఫస్టియర్ ఎంఎల్‌టీ విభాగంలో 461 మార్కులు, సెకండ్ ఇయర్ విభాగంలో పి.రాజేశ్వరి 948, సి.శృతి 916, ఫస్టియర్ విభాగంలో సదాశివుడు 306, సెకండ్ ఇయర్ విభాగంలో టీ.వంశీ 830 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు.

■ వెల్దండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఇంటర్మీడియట్ బైపీసీలో జశ్వంతి 979 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

■ కోడేరు: ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనకంజలో నిలిచింది.

■ వెల్దండమండలంలోని మోడల్‌హైస్కూల్‌లో ద్వితీయ సంవత్సరంలో 52శాతం, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో 77 శాతం, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలల్లో 86 శాతం, ఏకలవ్య పాఠశాలల్లో 92 శాతం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 34శాతం ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా మోడల్‌స్కూల్ ప్రథమ సంవత్సరంలో 50శాతం, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో ప్రథమ సంవత్సరంలో 86 శాతం, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలల్లో 71శాతం, ప్రభుత్వ జూనియర్ 23శాతం ఉత్తీర్ణత సాధించారు.

బాలికలదే హవా..

ఇంటర్మీడియట్ ఫలితాల్లో అమ్మాయిలదే హవా సాధించారు. మోడల్‌స్కూల్‌లో సీఈపీ గ్రూప్‌లో ద్వితీయ సంవత్సరంలో టి.గీతా అనే విద్యార్థిని 958మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. అదే విధంగా బైపీసీలో బి. అక్షిత 956మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్ పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఎం. శివలీలా ఎంపీసీలో 950 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది.

■ లింగాల మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ శాఖ బాలుర గురుకుల కళాశాలలో ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గింది. మొదటి సంవత్సరం 18 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరం 57 మంది ఉత్తీర్ణత సాధించారు.

■ బల్మూర్ మండలంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఈ.అనూష (944/1000) మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూ వి.అనూష (485/500) మార్కులు సాధించారు.

■ తిమ్మాజిపేటలో మారేపల్లికి చెందిన అనూష ఇంటర్ ఎంపీసీలో 920/1000 సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

■ తాడూరు మండల కేంద్రంలో కూచుకుళ్ల సౌభాగ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణ తెలిపారు.

■ తెలకపల్లి బాలికల గురుకుల పాఠశాలల్లో ఇంటర్ విద్యార్థులు ఫలితాల్లో సత్తాచాటారు. రెండో సంవత్సరం ఎంపీసీ, బైపీసీలో 100 శాతం, మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అ పాఠశాల ప్రిన్సిపాల్ ఏఆర్ లక్ష్మి తెలిపారు. ఒకేషనల్‌లో మొదటి సంవత్సరం 100 శాతం, రెండో సంవత్సరం 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో షాలిని 976 మార్కులు, తేజస్వీ 962 మార్కులు, కుసుమ 954 మార్కులు, ప్రజల్విత 954, రెండో సంవత్సరం బైపీసీలో నీరజ 962, నందిని 940, కె.నందిని 930 మార్కులు, కస్తూర్బా బాలికల పాఠశాలల్లో 64 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరంలో 70 మందికి 69 మంది ఉత్తీర్ణులయ్యారు.

■ చారకొండ కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 55.32 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో ఎం.శ్రావణి 975 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలిచి, కేజీబీవీ కళాశాలల్లో జిల్లా టాపర్‌గా నిలిచింది.

ఇంటర్ ఫలితాల్లో ‘గీతాంజలి’ హవా



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో వి. కృష్ణవేణి 992/1000 మార్కులు, బైపీసీ విభాగంలో ఎన్. రాజేశ్వరి 990 మార్కులు, సీఈసీ విభాగంలో జి. సాయిరాం 967 మార్కులు సాధించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో సైదా మెహరిన్ 455/470 మార్కులు, బైపీసీ విభాగంలో ఎస్.లిఖిత 436/440, సీఈసీ విభాగంలో ముడావత్ అశోక్ 447/500 మార్కులతో సత్తాచాటారు. విద్యార్థులను ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డితో పాటు కళాశాల మేనేజ్‌మెంట్, అధ్యాపక బృందం సన్మానించారు.

– జిల్లా కేంద్రంలోని రవితేజ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరములో ఎంపీసీ విభాగంలో యం. వైష్ణవి 989/1000, బైపీసీ విభాగంలో కె. సుష్మిత 963 మార్కులు, సీఈసి విభాగంలో టి. హారిక 936 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో సుమ్మయ్య తలత్ 465/ 470 మార్కులు సాధించారు.

‘పద్మావతి’ విద్యార్థుల ప్రభంజనం



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

కందనూలు: జిల్లా కేంద్రంలోని శ్రీనివాస పద్మావతి జూనియర్ కళాశాలకు సంబంధించిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జే. అఖిల 461/470, ఎస్. జ్యోత్స్న 457, అయోషా సుల్తానా 457 మార్కులతో సత్తాచాటారు. బైపీసీ విభాగంలో కె. అక్షిత 400/440, సీఈసీ విభాగంలో ఎన్. నిహారిక 461/500 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో డి. కల్యాణి 987/1000, బిశ్వాల్ జెనా 987, ఎస్. శ్రీవిద్య 984, జి. పల్లవి 983 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో శరిష్ఠ 919, నాగలక్ష్మి 912 మార్కులతో ప్రతిభ చాటారు. సీఈసీ విభాగంలో జవేరి తబుసమ్ 891 మార్కులతో సత్తా చాటారు. ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి తో పాటు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలకు వంట సామగ్రి పంపిణీ



తిమ్మాజిపేట/వెల్దండ /కోడేరు: ప్రభుత్వం నుంచి మంజూరైన వంట సామగ్రిని ఆయా పాఠశాలలకు మంగళవారం ఎంఈఓలు అందజేశారు. తిమ్మాజిపేటలోని ఎమ్మార్సీ భవనంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు ఎంఈఓ సత్యనారాయణశెట్టి, వెల్దండలో ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు, కోడేరు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ భాస్కరశర్మ, తహసీల్దార్ విజయ్‌కుమార్‌లు వంటపాత్రలను పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

సాక్షి, నెట్‌వర్క్: ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు తాడూరు మండలంలోని ఐతోలు, తెలకపల్లిలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. అదేవిధంగా ఊర్కొండ మండల కేంద్రంలో పీఏసీఎస్ గోదాం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. సింగిల్ విండో చైర్మన్ రాంచంద్రారెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ రమణరావు, ఏఓ దీప్తి, పీఏసీఎస్ సీఈఓ జి.వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మానవాళి విముక్తికి సోషలిజమే మార్గం



నాగర్‌కర్నూల్ రూరల్: ప్రపంచ మానవాళి విముక్తికి సోషలిజమే మార్గమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం లెనిన్ 155వ జయంతిని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు నరసింహ, మధు సురేష్, ఖాదర్, మహేష్, బాలు నాయక్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో రష్యా విప్లవకారుడు లెనిన్ 155వ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, ఆంజనేయులు, జగన్, వెంకటయ్య, మల్లేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో అంగన్‌వాడీ టీచర్ మృతి



చారకొండ: మండలంలోని జూపల్లికి చెందిన అంగన్‌వాడీ టీచర్ కొప్పు లక్ష్మమ్మ(48)గుండెపోటుతో మంగళవారం మృతి చెందింది. సోమవారం అర్ధరాత్రి చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామునా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం ఐసీడీఎస్ ద్వార రూ.20 వేల నగదును సీడీపీఓ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ జ్యోతి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు బాధిత కుటుంబానికి 10 వేలు సాయం చేశారు.

నర్సాయపల్లిలో రైతు..

బల్మూర్: మండలంలోని నర్సాయపల్లిలో మంగళవారం ఓ రైతు గుండె పోటుతో మృతి చెందాడు. గ్రామానికి చెందిన రైతు కేతావత్ దేశ్యా(42) పొలం దగ్గరికి వెళ్లి వస్తుండగా మార్గమధ్యలో గుండె పోటుకు గురై కుప్పకూలాడు. గమనించిన గ్రామస్తులు అతడిని ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు.

గురుకుల పాఠశాల సందర్శన



మన్ననూర్: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలను మంగళవారం మాజీ ఎంపీ పోతుగంటి రాములు సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ రూపాదేవితో కలిసి పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని కోరారు. ఆయన వెంట బీజేపీ జిల్లా కార్యదర్శి నాగరాజు, మండల అధ్యక్షుడు గోలి రాజు, కొయ్యల మల్లేష్ శ్రీనివాసులు, వాల్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ నాయకుడిపై దాడి

కొల్లాపూర్: గొర్రెల కాపరుల సహకార సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు, బీసీ నేత గాలియాదవ్‌పై మంగళవారం వ్యాపారి మురళీకృష్ణ దాడి చేశాడు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గాలియాదవ్‌కు వ్యాపార దుకాణం ఉంది. అందులో అద్దెకు ఉంటున్న ఓ టీస్టాల్ వ్యాపారితో అద్దె చెల్లింపు విషయంలో వాగ్వాదం చోటుచేసుకుంది. మురళీకృష్ణ గాలియాదవ్‌పై దాడికి పాల్పడ్డాడు. ఇరువురు పోలీసుస్టేషన్లో ఫిర్యాదులు చేసుకున్నారు. దాడి ఘటనపై విచారణ జరిపి కేసు నమోదుచేస్తామని ఎస్‌ఐ హృషికేష్ తెలిపారు. గాలియాదవ్‌ను బీఆర్‌ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, కాటం జంబులయ్య, దేవని కుమార్‌మాదిగ, శీలం వెంకటేష్‌లు పరామర్శించారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

చారకొండ: మండలంలోని చంద్రాయన్‌పల్లిలో వీరాంజనేయ దేవాలయం తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సీతారాములు కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురోహితులు లక్ష్మణ శర్మ మంత్రోచ్ఛరణాల నడుమ కల్యాణ తంతును పూర్తి చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం 6గంటలకు స్వామివారిని పల్లకిలో ఊరేగింపు చేశారు. ఊరేగింపుల్లో భక్తులు ,మహిళలు, యువకులు శ్రీరామనామం జపిస్తు నృత్యాలు చేశారు. తహసీల్దార్ సునీత, గంగిడి పుల్లారెడ్డి, కమలమ్మ, శ్రీనివాస్ రెడ్డి, శ్వేత, సీతారాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

యువతి అదృశ్యం: కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం: యువతి అదృశ్యంపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపారు. రేవల్లి మండలంలోని గౌరిదేవిపల్లి గ్రామానికి చెందిన భవానీ తండ్రితో కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి వచ్చింది. తండ్రి పనుల్లో ఉండగా యువతి అదృశ్యమైంది. కుటుంబసభ్యులు ఎంత వెతికినా ఆమె ఆచూకి లభించలేదు. దీంతో బాధిత కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బైక్‌పై నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

కోడేరు: బైక్‌పై నుంచి కిందపడి వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం పస్పుల గ్రామానికి చెందిన తెలుగు సాప్పరి చిన్నస్వామి ద్విచక్ర వాహనంపై కోడేరుకు వెళ్తుండగా మార్గమధ్యలో బైక్ అదుపు తప్పి చెట్టును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఎడమకాలు విరిగింగి. చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత : కేసు నమోదు

ఉప్పునుంతల: మండల సరిహద్దులోని దుందుబీ వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం ఉదయం కాంసానిపల్లి సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ రాంబాబుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.

అదుపుతప్పి లారీ బోల్తా

చారకొండ: అదుపుతప్పి లారీ బోల్తా పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం వరి ధాన్యంతో కల్వకుర్తి వైపు నుంచి దేవరకొండ వైపు వెళ్తున్న లారీకి ఉన్న టైరు అకస్మాత్తుగా ఊడింది. దీంతో లారీ అదుపుతప్పి రోడ్డు పక్కకు ఒరిగి బోల్తా పడింది. లారీలో ఉన్న వరి ధాన్యం సంచులు కిందపడ్డాయి. డ్రైవర్ మహమ్మద్ సురక్షితంగా బయటపడ్డాడు. ఘటన స్థలాన్ని ఎస్‌ఐ శంషోద్దిన్ పరిశీలించారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ తెలిపారు.

జింక తల లభ్యం

బిజినేపల్లి: మండలంలోని గంగారం రిజర్వు ఫారెస్టులో మంగళవారం జింక తల లభ్యమైంది. మొండెం లేకుండా జింక దేహం లభ్యం కావడంపై అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టగా.. క్రూరమృగం దాడిలోనే మృతిచెంది ఉంటుందని నిర్ధారణకు వచ్చారు. తమకు లభ్యమైన జింకను వేటగాళ్లు వేటాడినది కాదని వెల్లడించారు. నీటి కోసం ఏర్పాటుచేసిన సోలార్ బోర్ల వద్ద ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశామని.. ఎవరైనా జింకను వేటాడినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ రెంజ్ అధికారి దేవరాజ్ తెలిపారు.

ఓటరు జాబితా తారుమారు

బిజినేపల్లి: మండలంలోని ఆయా తండాలలో ఓటరు జాబితాలో మార్పులు చేశారని మంగళవారం లట్టుపల్లి గ్రామస్తులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఓటర్లు తమకు అనుకూలంగా లేరని ఎర్రకుంటతండా, చిన్నపీరుతండా, బీమునితండా తదితర పంచాయతీలకు చెందిన ఓటర్లు స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలో కాకుండా మరో గ్రామ పంచాయతీ పరిధిలోకి మార్చినట్లు వివరించారు. అక్రమాలకు పాల్పడిన నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం

ఉప్పునుంతల: మండలంలోని తాడూరులో మంగళవారం ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామస్తులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులపై అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చదివించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి ఆర్థికంగా ఇబ్బంది పడొద్దని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామస్వామి, ఉపాధ్యాయులు శ్యామల, పద్మ, గోపి, వసంత్‌కుమార్, శ్రీను, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల నిరసన



కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులు విధులన బహిష్కరించి మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. జీతాలు సకాలంలో రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ వివరణ కోరగా కాంట్రాక్టర్‌తో మాట్లాడి జీతాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కమిషనర్ వారికి నచ్చజెప్పడంతో విధులకు హాజరయ్యారు.

కొనసాగుతున్న కంటి వైద్య శిబిరం

వంగూరు: మండలంలోని కొండారెడ్డిపల్లిలో సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు, శంకర నేత్రాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరం కొనసాగుతోంది. మంగళవారం 300 మందికి పరీక్షలు నిర్వహించగా 45 మందిని ఆపరేషన్ కోసం రెఫర్ చేశారు. మరో 30 మందికి శిబిరంలో ఆపరేషన్ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు వేమారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వంశీ, బాబు తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు



దోమలపెంట: అమ్రాబాద్ మండలం పరిధిలోని శ్రీశైలం ప్రాజెక్టు ఎడమకాలనీ దోమలపెంట గ్రామస్తులు నీటి ఎద్దడితో తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో మంగళవారం హైదరాబాద్, శ్రీశైలం ప్రధాన రహదారిలో డ్రమ్ములు, బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు మహిళలకు నచ్చచెప్పి నిరసనను విరమింపచేశారు.

శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్

బల్మూర్: శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తునట్లు అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు వెల్లడించారు. మండలంలోని నర్సాయపల్లిలో మంగళవారం ఉదయం డీఎస్పీ శ్రీనువాసులు సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు, 80 మంది పోలీసు సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో సోదాలు నిర్వహించి సరైన ధ్రవపత్రాలు లేని తొమ్మిది ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను స్వాధీన పర్చుకొని బల్మూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అమ్రాబాద్‌సీఐ శంకర్, ఎస్‌ఐలు రమాదేవి, రజిత, ఇందిర, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సద్దాం, రమేష్, పవన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ ధరిత్రి దినోత్సవం



కోడేరు: మండలంలోని రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ భాస్కర్‌శర్మ మాట్లాడుతూ కాలుష్య నివారణ బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, శ్రీశైలం, మల్లికార్జున్, గట్టయ్య, శ్రీలత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపూర్ ఉన్నత పాఠశాలలో

తాడూరు: మండలంలోని మేడిపూర్ ఉన్నత పాఠశాలలో ధరిత్రి దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం ఎర్త్‌డే ఆకారంలో విద్యార్థులు మానవహారం చేయించారు. త్యాగరాజు గౌడు, విద్యార్థులు పాల్గొన్నారు.

జై సంవిధాన్ యాత్ర

కల్వకుర్తి రూరల్: మండలంలోని ఎల్లికల్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. రాజ్యాంగంపై బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ మల్లేపల్లి జగన్, బాలరాజు, మాజీ సర్పంచి నరసింహారెడ్డి, వంశీ, బండి సుదర్శన్, మధు కాంత్, జంగయ్య, శ్రీకాంత్, బాలస్వామి ఉన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

అచ్చంపేట: పౌష్టికాహారంతో ఆరోగ్యం కలుగుతుందని ఏసీడీపీఓ కమల అన్నారు. మంగళవారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు అమృతమ్మ, రాజేంద్ర, అనిత, స్వర్ణలత పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాలల వార్షికోత్సవం



కొండూరు పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఉప్పునుంతల/పెంట్లవెల్లి: ఉప్పునుంతల మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాల, పెంట్లవెల్లి మండలంలోని కొండూరు మండల పరిషత్ పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉప్పునుంతలలో గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు సన్మానించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆయా మండలాలల ఎంఈఓలు చంద్రశేఖర్, ఇమ్మాన్యూయేల్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ నారాయణ, నాయకులు కట్టా అనంతరెడ్డి, బాలికల ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బిచ్యానాయక్, దాతలు రాంచంద్రయ్య, మల్లేష్, హెచ్‌ఎం నాగరాజు, శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్, పాల్గొన్నారు.